భైరవకోన ఆలయ హుండీ ఆదాయం రూ.5.63 లక్షలు

విశాలాంధ్ర-సి ఎస్ పురం : జిల్లాలో ప్రసిద్ధి చెందిన పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోన భైరవేశ్వర స్వామి దేవస్థానమునకు రెండు నెలల 18 రోజులకు గాను రూ 5,63,596 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఆలయ ఆవరణలో శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ సమక్షంలో సెప్టెంబర్ 17 నుంచి డిసెంబర్ 5 వరకు రెండు నెలలు 18 రోజుల వ్యవధికి లెక్కించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో ముద్దులూరి వెంకటరాజు, రుద్రరాజు రాజేంద్ర, రణధీర్ వర్మ, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందజేస్తున్నట్లు ఎంపీడీవో తేళ్ల రవికుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలో పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలను (పీటీఎం) ఆయన ఎంఈవోలు రవి, ఈవీ రమణయ్యలతో కలసి పర్యవేక్షించారు. ఆయా సమావేశాల్లో లైబ్రరీ బుక్స్ ప్రదర్శన, సైన్స్ ఎగ్జిబిషన్ల పరిశీలన, టీచింగ్ లెర్నింగు సంబంధించి నమూనాలను పాఠశాలలో ప్రదర్శించి విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మండలంలో మొత్తం 64 పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంఈవోలు తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల్లో చక్కటి వసతి కల్పిస్తోందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ద్వారా విద్యార్థులకు చక్కటి పౌష్టికాహారం అందజేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించి ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో దక్షిణామూర్తి, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఉష తదితరులు పాల్గొన్నారు.

మెగా పీటీఎం 3.0

విశాలాంధ్ర- కురిచేడు : మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల మెయిన్ నందు శుక్రవారం మెగా పిటీఎం3.0 కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు మొగల్ గౌస్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులతో హెచ్ పి ఎల్ కార్డ్స్ అసెస్మెంట్ బుక్ లెట్స్ ద్వారా విద్యాభివృద్ధిని చర్చించడం అయినది. టీ ఎల్ ఎం మేళా నందు ఎఫ్ ఎల్ ఎన్ మెటర్నల్ టర్ల మెటర్నల్ జాదుయి పిటారా పెట్టినందలి బోధనోప కారణాలు, స్పోర్ట్స్ కిడ్స్ నందలి ఆట వస్తువులు తల్లిదండ్రులు సందర్శించి సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం తల్లిదండ్రుల సమావేశము నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ అధికారి శంకర్రావు. ఎంపీడీవో సత్య వరప్రసాద్, రాజేశ్వరి, జడ్పిటిసి ఎస్ వెంకట నాగిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కమతం నాగిరెడ్డి ఎస్ఎంసి చైర్మన్ ఎన్ హరీష్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఇందూరి వెంకట నర్సిరెడ్డి తల్లిదండ్రులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు. ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం రిపోర్ట్స్ ను చదివి వినిపించారు. పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు బహుకరించిన ఎం డి ఎం ఇందూరి వెంకట నర్సిరెడ్డిఘనంగా సన్మానించారు.

చదువుతోపాటు క్రమశిక్షణ అవసరం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : విద్యార్థులకు చదువుతో పాటుగా క్రమశిక్షణ అవసరమని టిడిపి నాయకులు నల్లూరి కృష్ణారావు అన్నారు. మండలంలోని మంగమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రధానోపాధ్యాయులు టీ బిక్షాలు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల నిర్మాణకర్త నల్లూరి కృష్ణారావు ఈ సందర్భంగా హాజరై మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులకు సకల వసతులతో ఎనిమిది ఎకరాల స్థలంలో పాఠశాల ఏర్పాటు చేయటం జరిగిందని గతంలో ఒంగోలు నుండి మంగమూరు వచ్చి విద్యార్థులు చదువుకున్నారని తెలిపారు. క్రమశిక్షణ లేని చదువు నిరర్థకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి శ్రీనివాసరావు తదితరులు నల్లూరి నారాయణ రావు పాఠశాల కమిటీ చైర్మన్ పరుసు శామ్యుయేల్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

విశాలాంధ్ర - గిద్దలూరు : స్థానిక సంస్థల్లో చెత్త చాటేందుకు ఇప్పటినుంచి కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ డైరెక్టర్ పివి శివ రెడ్డి సూచించారు. శుక్రవారం గిద్దలూరు పేటకు వచ్చిన ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో చెత్త చాటేందుకు సంసిద్ధం కావాలని కార్యకర్తలను కోరారు. రానున్న పంచాయతీ స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కార్యాచరణను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త, నాయకులు కలిసికట్టుగా పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పిశెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జే.వి. నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు సరాలు శ్రీనివాస్ రెడ్డి, పిడతల రమేష్ రెడ్డి, ఎస్ కే ఖాదర్ వలీ, దూదేకుల బాదుల్లాతో పాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతలపాడు ఏపీ గురుకుల పాఠశాల నందు శుక్రవారం జరిగిన 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో మెరిట్ మార్కులు సాధించిన 585 584 581 581 లు సాధించిన విద్యార్థులను భార్గవ్ తేజ వెంకట శివ గురవయ్య కార్తీక్ లకు దాత జిల్లా టిడిపి నాయకులు కుంచాల రాజు స్వచ్ఛందంగా అందించిన ప్రోత్సాహక నగదును 13 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె అనంతయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ పి శ్రీహరి తహశీల్దార్ ఎస్ ఎల్ నారాయణరెడ్డి ఎంపీడీవో డి.సురేష్ బాబు, ఎంఇఓ డి.వెంకా రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరిస్థితులకు అనుగుణంగా సంస్కరణలు

- విద్యారంగ అభివృద్ధి ప్రభుత్వం కృషి
- మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. మారుతున్న పరిస్థితులకు తగినట్లుగా తీసుకువస్తున్న సంస్కరణలే దీనికి నిదర్శనం అన్నారు. శుక్రవారం టంగుటూరు మండలం కొణిజేడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ -3.0) కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు వీరికి ఘన స్వాగతం పలుకుగా ముందుగా స్కూల్ ప్రాంగణంలోని సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలవేసి వీరు పుష్పాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్, పుస్తక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మంత్రి, కలెక్టర్ కూర్చుని వారితో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా హాజరైన తల్లిదండ్రులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లాలో కొత్తగా రూ.92.5 కోట్లతో అదనపు తరగతి గదులను వివిధ పాఠశాలలకు మంజూరు చేశామన్నారు. త్వరలోనే ఈ పనులు కూడా ప్రారంభమవుతాయి అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల పురోగతి గురించి ప్రత్యక్షంగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకునేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, కొండపి నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ కళావతి, సమగ్ర శిక్ష ఏపీసీ అనిల్ కుమార్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ వెంకట్రావు, కమిటీ కోఆప్షన్ సభ్యులు రామా కామయ్య, ఇతర అధికారులు, స్థానిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. గత ఏడాది పదవ తరగతి, ఇంటర్మీడియట్లో తెలుగు సబ్జెక్టులో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు తెలుగు టీచర్ ఝాన్సీ లక్ష్మీబాయి తన సొంత డబ్బులతో చేసిన ఆర్థిక సహాయాన్ని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్, ఇతర అధికారులు భోజనం చేశారు. దీనికి ముందుగా కందులూరు పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ - టీచర్స్ కార్యక్రమంలోనూ మంత్రి, కలెక్టర్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులే తొలి గురువులు

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర -ఒంగోలు : చదువుతోనే ప్రతిఒక్కరికి విజ్ఞానం, విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రులే తొలి గురువులని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని పీవీర్ బాయ్స్ హై స్కూల్ నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే జనార్దన్ అన్నారు. విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో 65 లక్షల మంది విద్యార్థుల తల్లి ఖాతాలో తల్లికి వందనం పథకం ద్వారా 87 వేల కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. జీవితంలో పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి వారి తల్లిదండ్రులే తొలి గురువులనీ పేర్కొన్నారు. విద్యార్థులు మంచి మార్గంలో నడవడానికి చదువు ఒక్కటే మార్గం అన్నారు. నేటి కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం వల్ల వారి జీవిత మనుగడకు తీవ్ర దుష్ఫలితాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకొనే సమయంలో సెల్ ఫోన్లను తల్లిదండ్రులు దూరంగా ఉంచాలని కోరారు. విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించేలా ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేసిందని అన్నారు. విద్యాభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. చదువే భవిష్యత్ లో పిల్లలకు మంచి ఆస్తి అని శాసనసభ్యులు జనార్దన్ పేర్కొన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదవుతోనే జీవిత విధానంలో మార్పు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి విద్యార్థిని భావితరాలకు ప్రయోజకులు కావాలని దర్శి టీడీపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం పేరెంట్స్ డే నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్లు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలన్నారు. విద్యార్థుల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా ఉంటే విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. చదువుతోనే కుటుంబాలలో జీవన విధానాల్లో మార్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ఎంఈఓ ఎస్కే కాలేషా వలి, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఏ సునీత రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కే పూర్ణచంద్రరావు, సర్పంచి మేదరమెట్ల నారాయణమ్మ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

విశాలాంధ్ర - గిద్దలూరు : ప్రజా సమస్యల ప్రజా వేదిక ప్రజాదర్బార్ అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో తెలియచేశారు. నివాస స్థలాలు, పక్కా గృహాలు దివ్యాంగ పెన్షన్లు, సామాజిక పెన్షన్లు, గ్రామాల్లోని సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు అర్జీలు అందచేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న ప్రతీ శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంలో అర్జీ రూపంలో తమకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి స్తామని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటామన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-దర్శి : దర్శి తెలుగుదేశంపార్టీ ఇన్ ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కార్యాలయంలో శుక్రవారం ముండ్లమూరు మండలం, ఈదర గ్రామానికి చెందిన తలప్రోలు శ్రీరామూర్తి ముఖ్యమంత్రి సహాయనిధి 53,786 రూపాయల విలువగల చెక్కుని దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చేతుల మీదుగా అందజేశారు.

అన్న క్యాంటీన్ తనిఖీ

విశాలాంధ్ర - గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలో ఉన్న అన్నా క్యాంటీన్ను కమిషనర్ రమణబాబు శుక్రవారం పర్యటించారు. ప్రజలకు అందిస్తున్న అల్పాహార నాణ్యతను పరిశీలిస్తూ లభిస్తున్న సేవల పై ప్రత్యక్షంగా సమాచారం సేకరించారు. కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ ప్రస్తుతం అందుతున్న ఆహార నాణ్యత పై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఆహార పరిశుభ్రత, వంటశాల నిర్వహణ సరఫరా విధానాలను కూడా ఖచ్చితంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా అల్పాహారం మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలించాల్సిందిగా సిబ్బందికి సూచించారు.

నీటి జలాల పరిరక్షణ అందరి బాధ్యత

దర్శి టీడీపీ ఇన్ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర - దర్శి: దర్శి పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జలసురక్షమాసం సందర్భంగా దర్శి పట్టణం, హ్యాపీ హోమ్స్, పొదిలి రోడ్డులోని 6వ వార్డ్ లలో జరిగిన సమావేశం, పర్యటనలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకునేందుకు సమిష్టిగా పనిచేయాలని వృధాగా నీటిని వాడుకోవద్దని, వృధాగా నీటిని వదల వద్దని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. తాగు నీరు పుష్కలంగా ఉన్నప్పుడు మాత్రమే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని నీటి అవసరం చాలా ముఖ్యమని నీటి విలువ తెలుసుకోవాలని నీటి బొట్టును కాపాడుకోవాలని ఆమె కోరారు. మన ఇంట్లో ఉన్న నీటిని మనం వృధాగా వదిలేస్తే మిగతా వారికి అది శాపంగా మారుతుందని అందరూ నీరు, విద్యుత్, గాలి వంటి సహజ వనరులను మనం కాపాడుకున్నప్పుడే ఆరోగ్యమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, మున్సిపల్ ఏఈ శ్రీరామమూర్తి, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, నీటిసంగం డిసి ఎలుగొండారెడ్డి, స్వాములు, రెడ్డిమాను శ్రీను, రోహిత్, లాయర్ రవిద్ర, రాఘవులు, రామకృష్ణ, నెలకుర్తి మాల్యాద్రి కల్లూరు సుబ్బు, వార్డ్లోని మహిళలలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం

విశాలాంధ్ర - దర్శి : మెగా పీటీయమ్ 3.0 కార్యక్రమంలో భాగంగా దరిశి పట్టణంలోని స్థానిక ఎస్సీ కాలనీలోని బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మీరాసాహెబ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రత్యేక అధికారి డి.పూర్ణచంద్, మున్సిపల్ కమీషనర్ మహేష్, డిప్యూటీ తహశీల్దార్లు వెంకట్, పరిటాల శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రధాన కార్యదర్శి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎగ్జికూటివ్ మెంబర్ కపురం శ్రీనివాసరెడ్డి పాల్గొని యావన్మంది విద్యార్థుల తల్లిదండ్రుల తల్లిదండ్రులనుద్దేశించి ప్రసంగించారు. పాఠశాల యాజమాన్యం కపురం శ్రీనివాసరెడ్డిని చిత్ర పటంతో, పూలమాలతో, దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. కపురం శ్రీనివాసరెడ్డి మాట్లడుతూ గురుకులంలో చదివిన విద్యార్థులు చిన్నతనం నుండే అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధత కలిగి జీవితంలో స్వయంకృషితో ఉన్నత శిఖరాలను అదిరోహించిన వారు చాలామంది వున్నారని, కపరం శ్రీనివాసరెడ్డి కోరారు. చాయాచిత్రపటంతో అధికారులు, తలిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జీవితంలో మధురమైన ఘట్టంగా మిగిలిపోతుందని కపురం శ్రీనివాసరెడ్డి అన్నారు.

సీఎం సహాయ నిధి..నిధులు మంజూరు

విశాలాంధ్ర-ఒంగోలు : పేద ప్రజలు వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడరాదనే ఉద్దేశ్యంతో పెద్దఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 78 మంది లబ్ధిదారులకు రూ.66 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడరాదనే ఉద్దేశ్యంతో పెద్దఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 1245 మంది లబ్ధిదారులకు 9 కోట్ల 70 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. వైద్య రంగానికి పెద్దపీట వేస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పౌరుని ఆరోగ్య పరిస్థితిని డిజిటలైజేషన్ చేసి సంజీవిని పథకం ద్వారా ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ 25 లక్షల రూపాయల వరకు ఇన్సురెన్స్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి పౌరునికి అవసరమైన వైద్య సేవలను అందిస్తూ వైద్య ఖర్చు తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి అన్నారు.

జాతీయ స్మారక చిహ్నాలు - ప్రదేశాలు అభివృద్ధిపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ గుర్తింపు పొందిన స్మారక చిహ్నాలు, చేర్చవలసినవి, తొలగించవలసినవి, తొలగించినవి, అభివృద్ధికి నిధులు, నిర్వహణ - పునరుద్ధరణ చర్యలు, ప్రైవేటు సంస్థల నిర్వహణ, అభివృద్ధి చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, గజేంద్ర సింగ్ షెకావత్ స్పందించి సమాధానం తెలిపినట్లు ఎంపీ మాగుంట ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి స్పందిస్తూ పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా వారు ఉర్తించిన పురాతన స్మారక చిహ్నాలు - పురావస్తు ప్రదేశాలు దేశంలో 3,685 వుండగా, ఆంధ్రప్రదేశ్లో 135 వున్నాయని, వీటి గుర్తింపు నిరంతర ప్రక్రియ అని, 2023లో ఉత్తరాఖండ్లో మరియు ఒడిషాలో 1, 2024 లో హర్యానాలో 2, 2025 లో ఒడిషా లో 1, జార్ఖండ్ లో 1, ఉత్తరప్రదేశ్లో 1, మిజోరాంలో 1 గుర్తించి లిస్టులో కలుపబడగా, 2025 లో ఢిల్లీలో 3, హర్యానాలో 2, మధ్యప్రదేశ్ లో 1, రాజస్తాన్లో 2, ఉత్తరాఖండ్లో 10 లిస్టు నుండి తొలగించబడ్డాయని తెలిపారు. పురాతన స్మారక చిహ్నాలు పురావస్తు ప్రదేశాలు అభివృద్ధికి 2020-21 నుండి 2024-25 వరకు ఆంధ్రప్రదేశ్లోని అమరావతికి రూ.33.12 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దేశం మొత్తంలో ప్రైవేటు సంస్థల నిర్వహణ క్రింద మొత్తం 29 స్మారక చిహ్నాలు - ప్రదేశాలు వుండగా, ఆంధ్రప్రదేశ్ లో ఏమీ లేవని తెలిపారు. పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా వారు ప్రపంచ వారసత్వ - అంతర్జాతీయ మ్యూజియం గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవాల నాడు మరియు గాంధి జయంతి నాడు సాంస్కృతిక తదితర అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, స్మారక చిహ్నాలు ప్రదేశాలు వద్ద త్రాగు నీరు, మరుగుదొడ్లు, బెంచీలు మొదలగు అవసరాలు ఏర్పాటు చేస్తుందని కేంద్రమంత్రి తెలియజేశారు.

NOTICE OF LOSS OF SALE DEED

I, **Bussetty Nageswara Rao, S/o. late Chenchaiah,** R/o Markapur Town, Prakasam District, do hereby inform the general public that I have lost the original Registered Sale Deed pertaining to the following property:

Property: Site measuring an extent of 242 Square yards.
Survey No.: Sy. No. 480/2.
Location: Markapur Town and Mandal, Prakasam District.
Purchased From: Dodda Nagi Reddy, S/o Dodda Venkata Lakshmi Reddy.
Registration Details: Document No. 2161/1991 of S.R.O. Markapur.
Date of Purchase: 30-09-1991.

The original registered sale deed was lost on **25-11-2025.** If anyone finds the said original Registered Sale Deed, kindly contact the undersigned at the address given below. The finder will be suitably rewarded.

Bussetty Nageswara Rao
Door No. 6/298, Vadde Bazaar,
Markapur Town, Prakasam District.
Mobile Number: 9440830848.

ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రోగ్రెస్‌ను తల్లిదండ్రులకు చూపించి వివరించారు. ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. మధ్యాహ్న భోజన పథకంలో ఇచ్చే మెనూ గురించి తల్లిదండ్రులకు వివరించారు. మండల కేంద్రమైన కొనకనమిట్ల ఏపీ పాఠశాలలో హెచ్ఎం గాయం కాశిరెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు, గనీవానిపాడు ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంచి కల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వద్దిమడుగు యూపీ పాఠశాలలో హెచ్ఎం..టీ నరసింహారావుల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓలు ఎస్ కే.దాంగే షరీఫ్ బరిగే నరసింహారావులు పర్యవేక్షించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు సహపంతి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెడిపోతే వెంకటేశ్వర్లు ఉన్నవ్ వెంకటసుబ్బయ్యలు హాజరై సలహాలు సూచనలు అందజేశారు. అదేవిధంగా జమ్ములపాలెం మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్ జమ్ములపాలెంలో మెగా పేరెంట్స్ మీటింగ్ పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది విద్యార్థులు తమ తల్లిదండ్రులను పూలతో పాఠశాల లోనికి ఆహ్వానించారు. అనంతరం తల్లిదండ్రులకు తమ పిల్లలచే పాదపూజ నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని, చదువు విలువను తెలియజేసే పాటలతో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులే కార్యక్రమాన్ని ఆద్యంతం నిర్వహించడం, అతిథులను వేదికపైకి ఆహ్వానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జమ్ములపాలెం సర్పంచ్ రావూరి స్నేహ, గ్రామ పెద్దలు మక్కెన వెంకట్రావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ గూడూరి యమున, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సాహమే కీలకం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం స్థానిక జూనియర్ కళాశాలలో, మండలంలోని అన్ని పాఠశాలలో గురువారం తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై తెలిపారు. ఎంపీడీవో డాక్టర్ పి సుజాత మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల టీడీపీ నాయకులు కర కోటిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, మండవ వెంకటేశ్వర్లు, కొమ్మి వెంకట్రావు, స్కూల్ చైర్మన్ యానాది, ఎంఈఓ రవిచంద్రబాబు, వ్యవసాయ అధికారి రాము, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పొదిలి: పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ దాతలు ఆవుల కృష్ణారెడ్డి, ఆవుల సంజీవరెడ్డిల సహాయంతో ఇటీవల కాటూరివారిపాలెంలో మృతి చెందిన రాచపూడి మార్తమ్మ కుటుంబ సభ్యులకు 5000 రూపాయల నిత్యావసర వస్తువుల రూపంలో ఆత్మీయ సహకార ప్యాకేజిని అందించడం జరిగింది. మానవతా పొదిలి శాఖ కమిటీ సభ్యులు. కల్లం సుబ్బారెడ్డి, బండి అశోక్, సుమంత్, ఎద్దు నగేష్ ఉన్నారు.

కే.అగ్రహారంలో జల సురక్ష

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కే.అగ్రహారం గ్రామంలో శుక్రవారం జల సురక్ష మాసంలో భాగంగా వాటర్ ట్యాంక్ పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలుతో పాటు చుట్టుపక్కల ఎలాంటి వ్యర్థాలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, రమణయ్య, సర్పంచ్ ఎస్.కె చిన్న మస్తాన్ పిల్లి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

ఉత్సహంగా పేరెంట్స్‌డే

విశాలాంధ్ర -కంభం : పట్టణంలోని అన్ని పాఠశాలల్లో ఉత్సహంగా పేరెంట్స్ డే సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలపార్కు వీధిబోర్డు స్కూల్అర్బన్ కాలనీ, రంగా వీధి, నాయక్ వీధి ఉర్దూ ప్రాథమిక పాఠశాలల్లో భారీ స్థాయిలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో సంబరాలను జరుపుకున్నారు. ఆకర్షణీయమైన సంగీత ధ్వనుల నడుమ తల్లిదండ్రులను సాదరంగా ఆహ్వానించారు.

విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : విద్యార్థుల విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వము అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పెద్దపీట వేస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. రాష్ట్రంలో రెండు కోట్ల ఐదు లక్ష ఐదు లక్షల 90 వేల మంది ఉపాధ్యాయులు పేరెంట్స్ ను ఒకే వేదిక మీద తెచ్చి మెగా పండుగ జరుపుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేసిన కృషి అభినందనీయమన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో 580కి పైగా మార్కులు సాధించిన పాఠశాల హెచ్ఎంకు లక్ష రూపాయలు నగదు బహుమతి, 580 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 20,000 10000, 5000 ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.ఆదినారాయణ అధ్యక్షత వహించి పాఠశాల ప్రోగ్రెస్‌ను చదివి వినిపించారు. అనంతరం పారా గేమ్స్‌లో జిల్లాలో మొదటి బహుమతి సాధించిన దివ్యాంగ విద్యార్థి సాత్విక రెడ్డికి 5000 నగదు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసీ చైర్మన్ ఎస్డి ఇమాంసటీడిపి అధ్యక్షుడు ఏం బాబురావు ఏఎంసీ వైస్ చైర్మన్ పందిటి.తిమోతి మార్కాపురం డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు రెడ్డి ఎంఈఓలు ఎస్ కే డాంగేసి నరసింహారావు తాసిల్దార్ ఏ సురేష్ ఎంపీడీవో డి ఈశ్వరమ్మ గొట్లగట్టు సర్పంచి తెలుగు యువత నాయకుడు పెరికేసుకుదేవ్ టీడీపి నాయకులు పరిటాల సుబ్బయ్య మాజీ సర్పంచ్ పరిటాల తిరుపతయ్య టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భూగర్భ జలాలను పెంచడమే వాటర్ షెడ్ పథకం ముఖ్య ఉద్దేశం

ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : వాన నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచటమే కాకుండా కరువును తరిమేలా వాన నీటిని ఒడిసి పట్టేందుకు వాటర్‌షెడ్ పథకం ముఖ్య ఉద్దేశమని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మురుగమ్మిలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న వాటర్ షెడ్ పథకానికి డ్వామా పిడి జోసఫ్ కుమార్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో విస్తారంగా వర్షాలు కురిసినప్పటికీ ఆ నీరంతా ఆవిరై.. భూగర్భ జలమట్టం నానాటికీ పాతాళానికి పడిపోతున్నదని ఈ పరిస్థితులను దూరం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ రూపొందిస్తున్నాయన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవడం.. వర్షపు నీటిని ఒడిసి పట్టడం వంటి చర్యలతో భూగర్భజలాలను పెంపొందించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని భవిష్యత్తులో వచ్చే నీటి సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పారే నీటిని నిల్వ చేసి అవి భూమిలో ఇంకేలా చేయాలన్న లక్ష్యంతో పనులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా చెక్‌డ్యామ్‌లు, చెక్ వాల్స్, బోర్‌వెల్స్, రీచార్జ్ స్ట్రక్చర్స్, పండ్ల తోటల పెంపకం, రాక్ ఫిల్ డ్యాం, ఫాం పాండ్స్, నిర్మాణం, ఉన్న వాటి మరమ్మతు పనులు, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడం వంటి పనులు చేపడతారన్నారు. వీటితోపాటు పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల జీవనోపాదుల పెంపునకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ఎస్ శ్రీనివాసరావు తహసిల్దార్ సిహెచ్ ఉషా ఎంపీడీవో జీవీ కృష్ణారావు మండల వ్యవసాయ అధికారి రంగాకృష్ణ ఏపీవో కొండయ్య మండల అధికారులు మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య తెలుగు యువత నాగేంద్రబాబు ప్రముఖ పారిశ్రామికవేత్త ఓబుల్ రెడ్డి పులి ప్రతాప్ రెడ్డి మూలే వెంకటేశ్వర రెడ్డి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-జరుగుమల్లి : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని కే.బిట్రగుంటలోని కేజీబీవీ పాఠశాలల్లో బాలికలకు దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శివాజీ 272 మంది బాలికలకు తన సొంత నిధులతో దుప్పట్లను పంపిణీ చేశారు. పాఠశాలలో రాత్రి వేళల్లో విద్యుత్ లేని సమయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు 21 ఛార్జింగ్ బలుపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ హజరత్తయ్య, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ స్రవంతి, సర్పంచి నాగరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి అంకితభావం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం నందు ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి మరియు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తంగిరాల నాగ జగన్నాథ్ విశిష్ట అతిథులుగా మెగా పి.టి.ఎం 3.0 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి గల అంకిత భావం, దానికి అనుగుణంగా వారి అభివృద్ధికి తీసుకునే నిర్ణయాల గురించి తెలియజేస్తూ, విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు కలిగిన విద్యను అభ్యసించి, తద్వారా ఉన్నతంగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకి మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు. నాగ జగన్నాథ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల గౌరవభావంతో మెలగాలని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చక్కటి విద్యను బోధించిన గురువులకు, పాఠశాలకు రుణం తీర్చుకోవడానికి కేవలం చదువు ఒక్కటే మార్గమని, విద్యార్థులు మార్చిలో జరగబోవు 10వ తరగతి ఫలితాలలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం గౌరవ అతిథుల చేతుల మీదుగా కబడ్డీ ఆటలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు బూట్లు బహుకరించారు. తదుపరి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచిన ఆటగాళ్లకి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. తల్లిదండ్రులు తమ విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యేలా వారిపై ప్రత్యేక శ్రద్ధ కనిపరిచితే, వారిని చక్కగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుడి పై ఉంటుందని ఇందుకు పాఠశాల ఉపాధ్యాయులుగా తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని, తల్లిదండ్రులు సహకరించాలని, విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి, వారి అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడానికి ఇలాంటి సమావేశాల ఆవశ్యకత ఎంతో ఉందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాందాస్ నాయక్, తాళ్ళపల్లి సత్యనారాయణ తడికమల్ల బాలుడు పాఠశాల కమిటీ చైర్మన్ మంకు ఏడు కొండలు, వైస్ చైర్మన్ యస్.కె ముంతాజ్ బేగ్, కమిటీ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర - గిద్దలూరు : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కట్టుబడిందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ శుక్రవారం జరిగింది. మొదటగా మాక్ అసెంబ్లీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని రమ్యను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి, సృజనాత్మకత పెంచడానికి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు డొక్కా సీతమ్మ పథకం ద్వారా మధ్యాహ్న భోజనం పథకం ఏర్పాటు చేసిందని, సర్వేపల్లి రాధాకృష్ణ పథకం ద్వారా విద్యార్థులకు స్టడీ కిట్లు పంపిణీ చేసిందని, చదువుకున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయలు జమ చేశారని, పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు కనబరిచిన వారిని గుర్తించి షైనింగ్ అవార్డులు పేరిట సత్కరించారని తెలిపారు. ప్రతీ సంవత్సరం జాబ్ కేలండర్‌లో డిఎస్‌సి ద్వారా టీచర్ పోస్టుల భర్తీ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎంపీడీఓ సీతారామయ్య, మండల తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి, కమిషన్ రమణ బాబు, మండల విద్యాధికారులు నాగభూషన్ రెడ్డి, అశ్విన్ కుమార్, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య జెడ్పీటీసి సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, గిద్దలూరు సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేశా వలి, కౌన్సిలర్లు గడ్డం భాస్కర్ రెడ్డి, లోక్కు రమేష్, బిల్లా రమేష్, ఆర్యవైశ్య నాయకులు దమ్మాల జనార్దన్, గర్రె శ్రీనాథ్, జనసేన నాయకులు లంకా నరసింహా రావు, స్కూల్ కమిటీ చైర్మన్ నాయక్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

కుటుంబ సభ్యులకు లలిత్‌సాగర్ సంతాపం

విశాలాంధ్ర - తాళ్లూరు : చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో విఠలాపురం గ్రామానికి చెందిన మేడగం రామిరెడ్డి (21) ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన ఎంపీ మాగుంట అనుచరుడు మేడగం సుబ్బారెడ్డికి ముగ్గురు కుమారులు అందులో కవల పిల్లల్లో రామిరెడ్డి మొదటి కుమారుడు. అందరిలో తలలో నాలుక వలె ప్రవర్తించే రామిరెడ్డి మృతి చెందడంతో విఠలాపురం కాలనీ శోకసముద్రంలో మునిగిపోయింది. ఈ దుర్ఘటన చాలా బాధాకరం అని టీడీపి యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ విచారం వ్యక్తం చేశారు. విద్యార్థి రామిరెడ్డి మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. దర్శి టీడీపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ద్వారా ప్రభుత్వపరంగా వారికి ఆర్థిక సహాయం అందేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర నాటక కార్పొరేషన్ డైరెక్టర్ ఓబుల్ రెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మానం రమేష్, రాష్ట్ర యూత్ కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్. వెంకట రావు, నాగార్జున రెడ్డి వివిధ హోదాల్లో ఉన్న టీడీపి నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు. పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని సుబ్బారెడ్డి కుటుంబాన్ని ఓదార్చారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పీసీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ కార్యక్రమానికి డ్వామా పిడి జోసఫ్ కుమార్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థుల పురోగతి ప్రత్యక్షంగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకునేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను కూడా తల్లిదండ్రులు ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఉంటుందన్నారు స్మార్ట్ విద్యా బోధనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను సొంత బిడ్డలుగా భావించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ దిశగా విద్యార్థులను ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా తమ వంతు బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు తరగతి గదుల్లో విద్యార్థులతో కూర్చొని వారితో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్పెషలాఫీసర్ ఎస్ఎస్ శ్రీనివాసరావు తహసిల్దార్ సిహెచ్ ఉష మండల విద్యాశాఖ అధికారులు సంజీవి శ్రీనివాసులు ఎంపీడీవో జీవీ కృష్ణారావు ఏపీవో కొండయ్య స్థానిక ఎస్సై జి కోటయ్య మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య తెలుగు యువత అధ్యక్షులు నాగేంద్రబాబు ములకా నాగేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పామూరు : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేయడం లక్ష్యములో భాగముగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మధ్య పాఠశాలలు మధ్య సంబంధాలు బలోపేతం చేయడమే కమిటీ సమావేశం ఉద్దేశమని టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, కనిగిరి వాణిజ్య విభాగం అధ్యక్షులు పందిటి హరీష్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.కోటిరెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు గుత్తి కొండయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. విద్యార్థుల సమగ్ర ప్రగతి నివేదికల కార్డులుపై ముఖాముఖి చర్చలు నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యామంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకట రమణయ్య, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ నరసింగ సాంబయ్య, టీడీపి నాయకులు, ఇర్రి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లి పంచాయతీ దొండపాడు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త బుజ్జి ఒంగోలులోని కిమ్స్ వైద్యశాలలో గుండెకు చికిత్స పొందుతున్నాడు. వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి వైద్యశాలకు వెళ్ళి బుజ్జిని పరామర్శించి ధైర్యం వహించి త్వరగా కోలుకోవాలంటూ ఆకాంక్షించారు. మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, రామగిరి బ్రహ్మావలి, అంజిబాబు, గుడిపాటి నాసరయ్య, పాపారావు తదితరులున్నారు.

కాశి నాయన ఆరాధన

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో భైరవానంద స్వామి ఆధ్వర్యంలో కాశి నాయన 30వ ఆరాధన మహోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలు చేసి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇండ్లచెరువు గ్రామానికి చెందిన సాదం పెదరామయ్య స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భూప్రకంపనలతో భయం..భయం

విశాలాంధ్ర - పొదిలి : పట్టణంలో భూకంపం రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురైనారు. శుక్రవారం వేకువజామున 3.12 నిమిషాలకు భూమి ఒక్కసారిగా ఖంపించండతో నిద్రావ్యవస్థలో నున్న ప్రజలు భయపడి వీధులలోకి పరుగులు దీశారు. దగ్గరలో ఉన్న చీమకుర్తి గ్రానైట్ క్వారీలు లోతుగా త్రవ్వి గ్రానైట్ తీస్తున్న తరుణంలో ఇలాంటి భూకంపాలు రావచ్చని ప్రజలు భావిస్తున్నారు. అధికారులు గమనించి భూకంపాలు రాకుండా ఉండేదుకు ఏదైనా చర్యలు ఉంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర -మద్దిపూడి : మెగా పిటిఎం 3.0లో భాగంగా శుక్రవారం జడ్పీహెచ్ఎస్ కాకర్ల పాఠశాల యందు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి తల్లిదండ్రుల భాగస్వామ్యం అనేది సమావేశం యొక్క ప్రధాన అంశమని పేర్కొన్నారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో తల్లిదండ్రుల యొక్క పాత్రను వివరిస్తూ, పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక గురించి వివరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్నటువంటి సౌకర్యాల గురించి వివరించడం జరిగింది విద్యార్థినీ విద్యార్థులచే పాఠశాలలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడమైనది. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమైనది. తదుపరి రుచికరమైన ఆహార పదార్థాలు విద్యార్థినివిద్యార్థులకు, తల్లిదండ్రులకు అందజేయడం అయినది

విద్యార్థుల భవితకు చదివే మార్గం

విశాలాంధ్ర- వెలిగండ్ల : విద్యార్థుల భవితకు చదివే మార్గమని అందుకు పాఠశాలలో మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తహసీల్దార్ ఎన్.వాసు అన్నారు. శుక్రవారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్ఓ శ్రీరామ్ సుశీల అధ్యక్షతన ఏర్పాటుచేసిన మెగా పేటీఎం సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువే మార్గమని చిన్నతనంలో చక్కని విద్య అందిపుచ్చుకొని ఉన్నత చదువులు తోపాటు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుకోవడంలోనూ మంచి నడవడిక ఉండటంలోనూ పాఠశాల విద్య ఉపయోగపడుతుందని అన్నారు. ఈ క్రమంలో ఎస్సై కృష్ణ పావని మాట్లాడుతూ విద్యార్థినిలు చదువు కుటుంబాన్ని మార్గదర్శకానికి ఉపయోగపడుతుందని గతంలో ఒక నానుడి ఉండేది ఆడపిల్లకు చదివి ఎందుకని అనేటివారు నేడు ఆడపిల్ల చదివితేనే సమాజానికి కుటుంబానికి ఉపయోగపడుతుందని తెలిపారు అనంతరం విద్యార్థులు తో తయారు చేసిన అనేక రకాల ప్రాజెక్టులను తల్లిదండ్రులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షెడ్ల నిర్మాణాలకు టెండర్ల ఆహ్వానం

విశాలాంధ్ర-పొన్నలూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో క్యాటిల్ టాప్స్, సోక్ పిట్స్, క్యాటిల్ షెడ్యూల్ నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా చేసేందుకు ఆసక్తిగల సప్లయర్లు, ఏజెన్సీల నుంచి షీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తులు చేసుకొనుటకు ఈనెల ఆరవ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించవచ్చున్నారు. డిసెంబరు 12వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో టెండర్ దరఖాస్తులను ఓపెన్ చేయటం జరుగుతుందని తెలిపారు.

కేఆర్‌కేలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్ కళాశాల వాలీబాల్ పోటీలను శుక్రవారం సిఐ సుబ్బరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం కనబరచాలన్నారు.వాలీబాల్ పోటీలకు వివిధ కళాశాలల నుంచి 8 జట్లు వచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

రసాయనిక పురుగుమందుల వాడకం తగ్గించాలి

విశాలాంధ్ర - అద్దంకి : పంటలలో రసాయనిక పురుగు మందులు వాడకాన్ని తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణ రైతులకు సూచించారు.శుక్రవారం మండలంలోని గోవాడలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ మిత్ర శత్రు పురుగుల నిష్పత్తిని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ఉద్యాన సహాయకురాలు శ్రీలక్ష్మి,వ్యవసాయ విస్తరణ అధికారిని రేణుక పాల్గొన్నారు.

చట్టబద్ధత ద్వారా పిల్లలను దత్తత తీసుకోవాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : చట్టబద్ధత ద్వారా మాత్రమే పిల్లలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా మహిళాభివృద్ధి,శిశుసంక్షేమ అధికారిణి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా శిశు గృహంలో ఆశ్రమం పొందుతున్న ఇద్దరు పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా దత్తత కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధంగా పిల్లలు లేని తల్లిదండ్రులకు దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు.పిల్లలను దత్తత కోరు తల్లిదండ్రులు సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఏజెన్సీ (సిఎఆర్ఎ) ద్వారా వారి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయవలసి ఉంటుందన్నారు. పెళ్లయిన తర్వాత రెండు సంవత్సరాల వరకు ఎవరికైతే పిల్లలు ఉండరో అటువంటి వారికి దత్తత తీసుకునే అవకాశం ఉంటుందన్నారు.తల్లిదండ్రులు కారా పోర్టల్ లో వారి తాలూకు స్థితిగతులు,ఆర్థిక స్తోమత, ఆరోగ్య పరిస్థితులు,ఎటువంటి పిల్లలు కావాలి,ఏ వయసు వారు కావాలి సంబంధిత వివరాలు పొందుపరచాలన్నారు.కారా పోర్టల్‌లోని జాబితాలో సీనియారిటీ ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు.సిఎఆర్ఎ పోర్టల్‌లో పిల్లలను దత్తత కోసం నమోదు చేసుకున్న బెంగళూరు, చెన్నైకు చెందిన దత్తత తల్లిదండ్రులకు కారా నూతన మార్గదర్శకాలననుసరించి దత్తత ఇవ్వడమైనదని తెలిపారు.బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా పిల్లలను దత్తత ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు.పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లల కొరకు మిషన్ వాత్సల్య పోర్టల్‌లో నమోదు చేసుకున్న యెడల వారికి ప్రభుత్వం నుండి చట్టబద్ధమైనటువంటి దత్తత ద్వారా పిల్లల్ని ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారు. జిల్లా మహిళా,శిశు సంక్షేమ,సాధికారిత అధికారిణి డి.రాధా మాధవి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి,కృష్ణ బాలల సంరక్షణ అధికారి పురుషోత్తమరావు,శిశు గృహ మేనేజర్ రోజిలిన్,దత్తత తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని లబ్ధిదారులు అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో పీఎంఈజీపి పథకం కింద చెరుకుపల్లి మండలం,గోడవల్లి గ్రామసంఘం,ఆదర్శ మహిళ స్వయం సహాయక సంఘ గ్రూప్ సభ్యురాలు తురిమెళ్ళ కరుణకుమారికి జీవనోపాధి కింద కియా కారును లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అందజేశారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం స్కీం క్రింద లబ్ధిదారులు కోరిన విధంగా వారి జీవనోపాధి కొరకు కియా కారును అందజేయమైనదని,యూనిట్ విలువ రూ.13 లక్షల 93 వేలు కాగా అందులో బ్యాంకు లోను రూ.13 లక్షల 11 వేలు,లబ్ధిదారుని వాటా కింద రూ.82 వేలు,వారికి ఈ పథకం కింద 35 శాతం సబ్సిడీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. డిఆర్డిఏ పిడి లవన్న,వారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే కూటమి లక్ష్యం

- రూ.1.65కోట్లతో నిర్మించిన పి.హెచ్.సి భవనం ప్రారంభం
- ఏల్చూరులో పి.హెచ్.సి ఏర్పాటుకు రూ.1.50కోట్లు కేటాయింపు
- అద్దంకిలో డయాలసిస్,హెచ్‌ఐవీ సెంటర్ల ఏర్పాటుకు కృషి
- రెవెన్యూ డివిజన్‌గా అద్దంకి ఖరారు
- ప్రజల కోరిక మేరకు మళ్లీ ప్రకాశంలోకి అద్దంకి
- మంత్రులు సత్యకుమార్,రవికుమార్ వెల్లడి

విశాలాంధ్ర - సంతమాగులూరు : రాష్ట్ర ప్రజల సంక్షేమం,వారి శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.శుక్రవారం బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలంలో మంత్రులు పర్యటించారు.మండల కేంద్రంలో రూ.1.65 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)తో పాటు సచివాలయం భవనం, ముఖ ద్వారంలను మంత్రుల చేతులు మీదుగా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.అంతకంటే ముందు సంతమాగులూరు మండల అధికారులు,ప్రజాప్రతినిధులు,కూటమి నేతలు ఆధ్వర్యంలో మహిళలు పూలు చల్లుతూ మంత్రులు,బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,అతిథులకు ఘన స్వాగతం పలికారు.అనంతరం విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ మాట్లాడుతూ 1959లో సంతమాగులూరుకు చెందిన దాతలు ఏటిగడ్డ వెంకటరెడ్డి కుమారుడు రామిరెడ్డి సమకూర్చిన స్థలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.నాటి భవనం శిథిలావస్థకు చేరడంతో రోగులకు, వైద్య సిబ్బందికి ఇబ్బందులు తలెత్తాయని పేర్కొన్నారు.నూతన భవనం నిర్మాణం కోసం 2020లోనే శంకుస్థాపన చేసినా,బిల్లులు మంజూరు చేయడంలో నాటి వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సదరు గుత్తేదారులకు బిల్లు మంజూరు చేయడంతో త్వరగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తాను తొలిసారిగా పోటీ చేసి గెలుపొందడం జరిగిందన్నారు. అద్దంకిలో ఐదు పడకల డయాలసిస్,హెచ్‌ఐవీ సెంటర్లు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.వీటితో పాటు 30 పడకల ఆస్పత్రికి పరిశీలిస్తామని వివరించారు. గత ఐదేళ్ల కాలంలో జరగని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం 18 నెలల్లోనే చేసి చూపించిందని స్పష్టం చేశారు. అనంతరం మంత్రులకు స్థానిక ప్రజలు పలు సమస్యలను వినతిపత్రం రూపంలో అందజేశారు.అదేవిధంగా అధికారులు,పాస్టర్ల సంఘాల ఆధ్వర్యంలో మంత్రులు రవికుమార్,సత్యకుమార్‌లను ఘనంగా సత్కరించారు. బీజేపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు,రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ పద్మావతి,బాపట్ల డీఎంహెచ్ఓ విజయమ్మ, ఆర్అండ్‌బిఎస్ఈ రవినాయక్,ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ఎంపీపీ యల మంద,ఎంపీడీవో జ్యోతిర్మయి, వైద్యులు నిర్మల్ కుమార్,సాహిత్య, సీడీపీఓ సుధ, అగ్రికల్చర్ ఏఓ సైదా, కూటమి నేతలు చేవూరి వాసురెడ్డి, దుద్దేల చిన్న గాలెయ్య, చింతా రామా రావు, ఆలూరి శ్రీనివాసరావు, శీనుబాబు, హరిబాబు, పసుపులేటి కోటేశ్వరరావు, విజయబాబు,వల్లెం నాసరయ్య,కామాను శ్రీనివాసరావు, గమిడి కోటేశ్వరరావు,దేవరపల్లి గోవిందమ్మ,నాగబోతు సుజాత పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల ఆలోచన మారాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రభుత్వ పాఠశాలలు అంటే కొంత మందికి చిన్న చూపు ఉన్నదని, తల్లిదండ్రులు,ఆలోచన విధానాలు మారాల్సిన అవసరం ఉందని ఎంఈఓ సిహెచ్ గోపి అన్నారు.మండలంలోని పూనూరు ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 కల్లా రాష్ట్రంలో విద్యారంగాన్ని నెం.1 చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని,ఆయన ఆదేశాలను తప్పకుండా అమలు చేసేందుకు కృషిచేస్తామన్నారు.పోలూరు ఉన్నరు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు రాయపాటి సీతయ్య పాల్గొన్నారు. గ్రామ టిడిపి నాయకులు,రాటకొండ వరదబాబు, వంకాయలు పాటి సుబ్బారావు,దరువూరి వీరయ్య చౌదరి,రాటకొండ కోటేశ్వరరావు,గుమ్మడి సుదీర్, పెంట్యాల వీరబ్రహ్మం, కోటగిరి రామకృష్ణ,పాలపర్తి వీరాస్వామి,పావులూరి బాబు,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : విద్యార్థులు పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు అన్ని విద్యాసంస్థల్లో పేరెంట్స్ టీచర్స్ మెగా మీటింగ్ కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమం అధికారులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రత పట్టుదల క్రమశిక్షణ సమయపాలన పాటిస్తూ చదువే లక్ష్యంగా ఎంచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు పాటించాలని, తల్లిదండ్రులు,గురువు దైవంగా ఎల్లప్పుడూ గుర్తించుకోవాలని వారిని మరువకూడదన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేత అనగాని శివప్రసాద్,మండల ప్రత్యేక అధికారి సూర్యప్రకాశరావు తదితురులు పాల్గొన్నారు.

మంచినీటి కోసం 28 సెంట్ల భూదానం



విశాలాంధ్ర - సంతమాగులూరు : పాతమాగులూరులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి ట్యాంక్ ఏర్పాటు చేయనున్నారు.అందుకోసం స్థలం కావాల్సి ఉంది.గ్రామానికి చెందిన గుడివాడ సాంబశివరావు,మధుబాబు కుటుంబ సభ్యులు స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. తమకు చెందిన 28 సెంట్ల భూమిని పంచాయతీకి ఇచ్చేందుకు శుక్రవారం మంత్రులు సత్యకుమార్,రవికుమార్ సమక్షంలో హామీ ఇచ్చారు.ఆ స్థలం విలువ రూ.25లక్షల వరకు ఉంటుందని వారు తెలిపారు. ఈసందర్భంగా మంత్రులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం గ్రామ సర్పంచ్ జిర్రా విజయబాబు,నాయకులు చల్లా కోటేశ్వరరావు,బ్రహ్మేశ్వరరావు,నాగేశ్వరరావు,శివాంజనేయులు తదితరులు సాంబశివరావు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మెగా పీటీఎమ్‌కు మంచి స్పందన

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని రేణింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంకు విద్యార్థుల తల్లిదండ్రులు నుండి మంచి స్పందన వచ్చిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధిరెడ్డి శ్రీహరి తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యార్థిని యొక్క తల్లిదండ్రులు తమ రోజువారీ పనులను మానుకొని మరీ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి పిల్లల చదువు ప్రవర్తన గురించి తరగతి టీచర్లను అడగడం ఉపాధ్యాయులు పిల్లల గురించి చెప్పిన విషయాలు ఇచ్చిన సూచనలు సలహాలు పేరెంట్స్ చాలా ఆసక్తిగా విని మంచిగా ప్రతిస్పందించారన్నారు.కార్యక్రమంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రేణింగవరం గ్రామ టీడీపీ నాయకులు ఓబుల్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలను పాటించాలి



విశాలాంధ్ర - అద్దంకి : ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని బాపట్ల మోటార్ వెహికల్ ఇనిస్పెక్టర్ రంగారావు అన్నారు.శుక్రవారం మండలంలోని సింగరకొండపాలెంలో కెఆర్‌కె డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు తో ఎక్కువ మంది చనిపోతున్నారన్నారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రోడ్డు భద్రతా వారోత్సవాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,త్రిబుల్ డ్రైవింగ్,మద్యం సేవించే వాహనాలు నడపడం నేరంగా పరిగణించబడతాయి అన్నారు.రోడ్డు భద్రత నియమాలు పాటించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని షర్మిల రాణి పాల్గొన్నారు.

మద్యం మత్తులో వీఆర్ఏ వీరంగం

కత్తులు,గొడ్డలితో వీధుల వెంట హల్ చల్

విశాలాంధ్ర - మార్టూరు : మండలంలోని ద్రోణాదుల గ్రామంలో మరోసారి మరో మందుబాబు రెచ్చిపోయి స్థానికులను తీవ్ర భయా భ్రాంతులకు గురిచేశాడు.వివరాలు ఇలా ఉన్నాయి.స్థానిక విఆర్ఏ బ్రహ్మయ్య అదే గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ సుభానితో గురువారం రాత్రి స్థానిక వైన్ షాపు వద్ద చిన్న ఘర్షణ జరిగింది.అది మనసులో పెట్టుకున్న విఆర్ఏ బ్రహ్మయ్య శుక్రవారం ఫుల్లుగా మద్యం సేవించి ఒక గొడ్డలి రెండు కత్తులు తనతో ఉంచుకొని బైకుపై సుభాని అంతు తేలుస్తానంటూ వాళ్ళ ఇంటికి వెళ్లి సుభాని గురించి ఆరాతీశాడు.సుభాని ఇంట్లో లేకపోవడంతో బ్రహ్మయ్య వీధుల వెంట బైకుపై తిరుగుతూ వైన్స్ షాప్ ఎదురుగా గల బి.ఆర్ రెస్టారెంట్ అనే బెల్ట్ షాపు వద్ద సుభానితో ఘర్షణ పడ్డాడు.గమనించిన స్థానికులు ఇద్దరికీ సర్ది చెప్పి పంపించారు.దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావటం గమనార్హం.ఈ ఘటనతో భయాందోళనలకు గురైన తన కుటుంబ సభ్యులతో డ్రైవర్ సుభాని మార్టూరు పోలీస్ స్టేషన్‌లో బ్రహ్మయ్యపై ఫిర్యాదు చేశాడు.ఇదిలా ఉండగా గత ఆరు నెలల క్రితం ఇదే ప్రాంతంలో మద్యం మత్తులో ఈ గ్రామానికే చెందిన ఓ వ్యక్తి మరో వ్యక్తిపై కత్తితో తీవ్రంగా దాడి చేసి గాయపరచిన విషయాన్ని స్థానికులు చర్చించుకుంటున్నారు. విచ్చలవిడిగా పెరిగిపోతున్న బెల్టు షాపుల పట్ల పోలీసుల ఉదాసీన వైఖరి వలన తరచూ ఇలాంటి గొడవలు జరుగుతున్నాయని వీటిపట్ల అధికారులు కఠిన చర్యలు తీసుకొని శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు

జిల్లా పరిషత్ హైస్కూల్ పీటీఎంలో ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : రాష్ట్రంలో భావితరాల బంగారు భవిష్యత్తుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అద్భుత అవకాశాలు కల్పించేలా బంగారు బాటలు వేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.శుక్రవారం మార్టూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం చక్కని ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ విద్యా రంగం సమాజ భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధిస్తుందని గట్టిగా నమ్మే దార్శనిక నాయకత్వం ఆధ్వర్యంలో, టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యా సంస్కరణల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా రాష్ట్ర చరిత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులు, దాతలను ఒకే వేదికపై ఆత్మీయంగా కలిపే "పాఠశాల పండుగ" కార్యక్రమం "టీచర్స్ మీటింగ రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఒరవడిని సృష్టిస్తోందని ఈ పండుగ వాతావరణమే యువనేత నారా లోకేష్ అద్భుత పనితీరుకు నిదర్శనం అన్నారు. కేవలం పాఠశాలలకే పరిమితం కాకుండా,రాష్ట్రవ్యాప్తంగా మెగా పిటియం 3.0ను ఒక భారీ విద్యా మహోత్సవంగా, "విద్యార్థి తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల మహా సమ్మేళనం"గా నిర్వహించేందుకు ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు. పాఠశాల హెచ్ఎం రూత్ మేరీ జాయ్,ఎంఈవో వస్రంనాయక్, తాసిల్దార్ ప్రశాంతి,ఎంపీడీవో శ్రీనివాసరావు,టోల్గేట్ మేనేజర్ దీపా,ఎస్ఎంసి చైర్మన్ ఇమామ్ వలి,వైస్ చైర్మన్ ఏసుపాదం సభ్యులు ఆదినారాయణ,ఫారుక్ పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్‌తో సత్సంబంధాలు మెరుగు

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రభుత్వం తలపెట్టిన మెగా పేరెంట్స్ మీట్ 3.0తో విద్యార్థుల క్రమశిక్షణ,చదువు సామర్థ్యాలు గురించి తెలుసుకునేందుకు వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన ఓ మంచి వేదిక అని బాపట్ల జిల్లా డీఈవో శ్రీరాం పురుషోత్తం అన్నారు.శుక్రవారం సంతమాగులూరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశాన్ని హెచ్ఎం సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు.డీఈవోతో పాటు జీసీడీఓ అధికారిణి చారులత,ఎంఈవోలు వేమవరపు కోటేశ్వరరావు,దార్ల దినేష్ కుమార్ అతిథులుగా హాజరయ్యారు.ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పాఠశాలకు 75 శాతంపైగా హాజరు ఉండాలని, లేకపోతే ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం పథకం వర్తించదని పేర్కొన్నారు.సందేహాలు ఉంటే ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. రాబోయే పబ్లిక్ పరీక్షలలో పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలని చెప్పారు.అలాగే ఏల్చూరు, రామిరెడ్డి పాలెం, వెల్లలచెరువు, కామేపల్లి, కుందుర్రు తదితర గ్రామాల్లో ఉన్న పాఠశాలలో పేరెంట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు.

రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను గుర్తించాలి

ఎస్పీ బి.ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలని,రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని జిల్లా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సూచించారు.శుక్రవారం రోడ్డు భద్రతపై జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం డీటీఆర్‌బీ అధికారులకు, జిల్లాలోని పోలీస్ అధికారులకు ఎస్పీ పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు సేఫ్టీ అడిషనల్ డీజీపీ ఆధ్వర్యంలో జరిగిన అన్ని జిల్లాల ఎస్పీల వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నామని తెలిపారు.బాపట్ల జిల్లాలో ప్రధానంగా ఎన్.హెచ్-16, ఎన్.హెచ్-167ఎ,ఎన్.హెచ్-216, నామ్ హైవే వంటి రహదారులు ఉన్నాయని,ఈ రహదారుల పరిధిలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి,వాటి కారణాలు,నివారణ చర్యలు,అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.జిల్లావ్యాప్తంగా బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం,ప్రధాన రహదారులపై సైన్ బోర్డులు పెట్టించడం,ప్రమాదాలు నివారించేందుకు అవసరమైన చోట రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం,రిఫ్లెక్టివ్ రేడియం స్టిక్కర్లు అతికించిన ఇసుక డ్రమ్ములను నిలపడం,ఇంజనీరింగ్ లోపాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడం,ముఖ్య కూడళ్లలో రాత్రి సమయంలో లైటింగ్ సరిగా లేని చోట్ల లైట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు గురించి అవగాహన కలిగి వాటిని కచ్చితంగా పాటించాలని,ఎవరికో ప్రమాదం జరిగిందిలే అనే నిర్లక్ష్య భావనతో కాకుండా ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరే విధంగా ప్రవర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్,జిల్లా డిటిఆర్‌బి సిబ్బంది పాల్గొన్నారు.

రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యలు సహేతుకం కాదు

విశాలాంధ్ర - పర్చూరు : రాష్ట్రంలో సీనియర్ ఐపీఎస్ అధికారిగా పనిచేసిన పీవీ సునీల్ కుమార్‌పై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలు సహేతుకం కాదని బాపట్ల జిల్లా అంబేద్కర్ ఇండియా మిషన్ (ఎయిమ్) అధ్యక్షుడు కూరాకుల ఇస్సాకు బాబు శుక్రవారం ప్రకటనలో ఖండించారు.సునీల్ కుమార్‌పై వ్యక్తి గత కక్షలు పెంచుకొని వ్యాఖ్యలు చేయటం సమంజసం కాదని, గతంలో రఘురామ కృష్ణంరాజు సునీల్ కుమార్‌పై సుప్రీంకోర్టులో ఫిర్యాదు చేస్తే దానిని కొట్టివేశారని ఆయన గుర్తుచేశారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకో వాలని కోరారు.

రూ.17 లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణం

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,చొరవతో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న మండలంలోని యద్దనపూడి గ్రామంలో బాచిన వారి బజార్ రోడ్డు సమస్య పరిష్కారమైనది.మండల టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు సమస్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎమ్మెల్యే, అధికారులతో మాట్లాడి రూ.17 లక్షల నిధులను కేటాయింపునకు సహకరించారని, వెంటనే పనులు ప్రారంభించామని కనపర్తి తెలిపారు. పెంట్యాల వెంకటేశ్వర్లు ఇంటి వద్ద నుండి షేక్ వలి ఇంటి వద్ద వరకు,సైడ్ కాల వలు సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే ఏలూరికి టిడిపి నాయకులు,కనపర్తి నాగేశ్వర రావు, సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ, కొండల రాయుడు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

కర్మశాలలో మహాశివుని విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర - సంతమాగులూరు : పాతమాగులూరు,సంతమాగులూరు గ్రామాల్లోని ప్రజల బంధువులు చనిపోయిన సమయంలో వారి దహన సంస్కారాలు నిర్వహణ కోసం ఎంపీ నిధులు రూ.30లక్షలతో నూతనంగా హిందూ కర్మశాలను ఏర్పాటు చేశారు.శుక్రవారం రాష్ట్ర మంత్రులు సత్యకుమార్, రవికుమార్ సంతమాగులూరు వచ్చిన సందర్భంగా కర్మశాలను సందర్శించారు. అనంతరం కర్మశాలలో ఏర్పాటు చేసిన మహాశివుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. మృతుల దశదిన ఖర్మలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో నిర్మించిన కర్మశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

విశాలాంధ్ర - అద్దంకి : పిల్లల చదువుల పట్ల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని అద్దంకి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం నాగప్రసూన అన్నారు.శుక్రవారం పాఠశాలలో మెగా ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. విద్యార్థులు తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ చేసిన నృత్యప్రదర్శన అలరించింది.అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేశారు.

క్యారల్స్ పిల్లలకు క్రిస్మస్ కానుకలు అందజేత

విశాలాంధ్ర - పర్చూరు : క్రిస్మస్ సందర్భంగా చిన్నగంజాం అంబేద్కర్ నగర్‌లో శుక్రవారం తెల్లవారుజాము నుండి క్యారల్స్ ప్రారంభమయ్యాయి. విశ్రాంత బ్యాంకు ఉద్యోగి జ్యోతి దావీదు,పద్మ జ్ఞాప కార్థం వారి కుమారులు సునీల్,ఉపాధ్యాయుడు సురేంద్ర,కుమార్తె బ్యాంకు ఉద్యోగి మౌనిక, పద్మ సోదరుడు కీర్తి పాటి శ్రీనివాసరావులు 100 మంది క్యారల్స్ పిల్లలకు స్నాక్స్,టీ,క్రిస్మస్ కానుకులైన పెన్నులను అందజేశారు.ఈ కార్యక్రమంలో క్యారల్స్ నిర్వాహకుడు మేకల మేషక్ బాబు,సండే స్కూల్ పిల్లలు,యువతీ యువకులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు

విశాలాంధ్ర - పర్చూరు : ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి దామా నాగేశ్వరరా వు, పర్చూరు,దేవరపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. పర్చూరులో వేంచేసియున్న వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.1.75 కోట్లు,భీమేశ్వర ఆలయానికి రూ.1.50 కోట్లు,మండలంలోని దేవరపల్లి గ్రామంలో వేంచేసియున్న వేణుగోపాలస్వామి ఆలయానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తాళం పగులగొట్టి ఇంట్లో చోరీ

విశాలాంధ్ర - కొల్లూరు : రెండు ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి నగదు బంగారం వెండి వస్తువులు దోచుకెళ్లిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లూరు గౌడ్ పాలెంలో తాళాలు వేసి ఉన్న ఇళ్లను తాళాలు పగలగొట్టి దొంగలు నగదు బంగారు వెండి వస్తువులు దోచుకెళ్లారు.ఆయా గృహాల వారు వాళ్ల వ్యక్తిగత పనుల కోసం వేరే ఊరు వెళ్లి ఉదయాన్నే వచ్చి చూడగా తలుపులు తాళాలు పగలగొట్టి బీరువా తాళాలు కూడా పగలగొట్టి వస్తువులన్నీ మంచంపై పేర్చి ఉండడాన్ని గమనించారు.జోగి వెంకట రమణ అనే మహిళ గృహంలో 5000 నగదు ఒక వెండి మొలతాడు వీరంకి మల్లేశ్వరి గృహంలో 18000 నగదు,4 గ్రాముల బంగారం ఉంగరం తీసుకెళ్లారు మిగిలిన బంగారపు వస్తువులు మాత్రం ఉన్నట్లుగా బాధితులు తెలిపారు.చోరీ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా చుండూరు సిఐ ఆనందరావు,ట్రైని ఎస్సై శ్రీనివాసరావు చోరీ జరిగిన గృహాలను పరిశీలించి బాధితులను విచారించి క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు సేకరించారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యాభివృద్ధికి విప్లవాత్మక సంస్కరణలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని,ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.శుక్రవారం బాపట్ల జిల్లా సంతమాగులూరు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల,జూనియర్ కళాశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి అతిథులుగా హాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థను పటిష్టం చేస్తున్నట్లు చెప్పారు. 16350 పైచిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేశామని తెలిపారు.అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు.అదేవిధంగా తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుకుంటున్న పిల్లల అందరికీ నగదు జమ చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోకన్వీనర్ నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి,బాపట్ల అధ్యక్షుడు బంగారు బాబు,డీఈవో శ్రీరాం పురుషోత్తం,ఎంఈఓలు కోటేశ్వరరావు,దినేష్ కుమార్,ఇతర అధికారులు,కూటమి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్యా రంగాన్ని ప్రాధాన్యం

విశాలాంధ్ర - చీరాల టౌన్ : ప్రభుత్వం విద్యా రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకోందని ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య అన్నారు.శుక్రవారం చీరాలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం సమగ్ర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.చేయి చేయి కలుపుదాం పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం భావి భారతాన్ని నిర్మిద్దాం అంటూ పిలుపునిచ్చారు.ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్,ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత,చీరాల మున్సిపల్ చైర్మన్ మీంచాల సాంబశివరావు,కూటమి నాయకులు,అధికారులు తదితరులు పాల్గొని విద్యార్థుల ప్రగతి, కళాశాల అభివృద్ధి వంటి అంశాలపై మాట్లాడారు.విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

పిల్లలపై దేశ భవిష్యత్తు :ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - వేటపాలెం : దేశ భవిష్యత్తు పిల్లలపై ఆధారపడి ఉందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మెగా పీటీఎం 3.0 ఘనంగా జరిగింది.మాలకొండయ్య విద్యార్థులు ఉపాధ్యాయ తల్లిదండ్రులతో ఆత్మీయంగా మాట్లాడారు.విద్యార్థులకు ఎమ్మెల్యే విలువైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పని చేసినా ముందుగా తల్లిదండ్రులకు చెప్పండి మీ నిర్ణయాల్లో వారు భాగస్వాములు కావాలి అని విద్యార్థులకు సూచించారు.అదే సమయంలో,విద్యార్థులు మొబైల్ వినియోగం విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సైన్స్ ఎగ్జిబిషన్,ల్యాబ్‌లను విద్యార్థులతో కలిసి పరిశీలించి వారి ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్,ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత,చీరాల మున్సిపల్ ఛైర్మన్ మీంచాల సాంబశివరావు,కూటమి నాయకులు,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మెగా పేరెంట్స్,ఉపాధ్యాయుల సమావేశం



విశాలాంధ్ర -చీమకుర్తి: మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 చీమకుర్తి మండలం లో 65 ప్రభుత్వ జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించబడిందని ఎంఈఓలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి మండలం జడ్పీటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు చీమకుర్తి నందు పాల్గొనడం జరిగింది. ఒంగోలు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఏ.చంద్రమౌళీశ్వర రావు గవర్నమెంట్ హైస్కూల్ చీమకుర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాంనగర్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులికొండ నువ్వు సందర్శించడం జరిగింది. చీమకుర్తి మండలం తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, నియోజకవర్గంలో ప్రత్యేక అధికారి విజయ జ్యోతి గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం



విశాలాంధ్ర-పామూరు : పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు సాయం అభినందనీయమని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ సజన అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవ సందర్భంగా స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో షేక్ హర్షద్ ఆర్థిక సహాయంతో స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో పదవ తరగతి విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ ను పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు చేతుల మీదుగా అందజేశారు. మెంటా నరసింహం మాట్లాడుతూ నాయబ్ రసూల్ స్వయంకృషి సేవా సంస్థ ను స్థాపించి విద్యార్థుల సంక్షేమం కోసం విద్యాభివృద్ధికి సహాయం చేయడం గొప్ప విషయమని అన్నారు. షేక్ మస్తాన్, (నన్నే) ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

దేవస్థాన భూముల పేరు నమోదు చేయాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : మండలం గోనుగుంట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, చీమకుర్తి పట్టణ నందు శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం,చంద్రపాడు గ్రామం నందు రుద్రేశ్వర స్వామి దేవస్థానం భూములను దేవస్థానం పేరు మీదనే నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు ఈ దేవస్థాన భూములను కలెక్టర్ కి అర్జీ దాఖలు చేసినందున మండల సర్వేలు గ్రామ రెవెన్యూ అధికారి విలేజ్ సర్వేయర్ తో కలిసి గోనుగుంటలోని సర్వే నెంబర్ 44 మరియు 739, చీమకుర్తి గ్రామంలో 235,237 సర్వే నెంబర్లు చందర్పాడులోని సర్వే నెంబర్ 274 ను గురువారం జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ముందుగా సర్వేనెంబర్ నందు సాగులో ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి వారి వద్ద ఉన్నటువంటి డాక్యుమెంట్లను తెప్పించి విచారణ చేయడం జరిగిందని సదరు విచారణ నివేదికను కలెక్టర్ వారికి పంపడం జరుగుతుందని ఎమ్మార్వో ఆర్.బ్రహ్మయ్య తెలియజేశారు. మండల తాసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య ఎగ్జిక్యూటివ్ ఎండోమెంట్ ఆఫీసర్ రజిని కుమారి లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

చట్టబద్ధంగానే భూమిపై హక్కు

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : చట్టబద్ధంగానే భూమి యజమానులకు సదరు భూమిపై హక్కు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. తెలిపారు.నిషేధిత భూముల జాబితాపై రెవెన్యూ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని న్యూ విసి హాల్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. నిషేధిత భూముల జాబితాలో సవరణలపై కసరత్తు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు.నిషేధిత భూముల జాబితాలో నమోదైన భూముల వివరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఆయా మండలాల నుంచి వచ్చిన దరఖాస్తులపై సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. బాపట్ల,ఇంకొల్లు,యద్దనపూడి,వేటపాలెం,మార్టూరు, అద్దంకి మండలాల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆయన నిశితంగా పరిశీలించారు.ఆయా దరఖాస్తులకు సంబంధించిన దస్త్రాలు,ఆన్‌లైన్‌లోని వెబ్ పోర్టల్ ద్వారా ఆయన పరిశీలించారు.నిషేధిత భూముల జాబితా నుంచి చట్టబద్ధంగానే తొలగించే ప్రక్రియను చేపట్టామని కలెక్టర్ వివరించారు. భవిష్యత్తులోనూ ఎలాంటి సమస్యలు రాకుండా చట్టబద్ధంగా ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు.ఈ సమీక్షలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట,ఉప కలెక్టర్ లవన్న,సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

సిజిఎఫ్ నిధులతో ఆలయాల పునర్నిర్మాణం

విశాలాంధ్ర - పర్చూరు : నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి,పునరుద్ధరణ, శోభాయమానంగా తీర్చిదిద్దడంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు.దేవాలయాలు గ్రామాల ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రజల ధార్మిక విశ్వాసాలకు ప్రతీకలు అన్న భావనతో ఆయన ప్రణాళికాబద్ధంగా దేవాలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే ముందుకు తీసుకెళ్తున్నారు.శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎండోమెంట్ అధికారులతో టీటీడీ ఆలయాల నిర్మాణం, సిజిఎఫ్ నిధులు,డిడిఎన్ఎస్ తీరు తెన్నులపై ఎమ్మెల్యే ఏలూరి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాడలో ఒక దేవాలయం నిర్మాణం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు,ఎండోమెంట్ శాఖ కలిసి

సమన్వయంతో ఆలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు.దేవాలయం అంటే ప్రజల భక్తికి ప్రతీక, గ్రామ సంస్కృతికి ప్రతిబింబం అన్నారు.ప్రతి గ్రామంలోని ఆలయం అభివృద్ధి చెందాలి,భక్తులకి మంచి సౌకర్యాలు,పవిత్ర వాతావరణం అందేలా అన్ని దేవాలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం" అని తెలిపారు. గ్రామ దేవతల ఆలయాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామంలో దేవాలయాల ప్రస్తుత పరిస్థితులు,అభివృద్ధికి అవసరమైన పనులు,పునర్నిర్మాణానికి కావాల్సిన నిధులు అన్న విషయాలపై వివరాలు సేకరించి ప్రతిపాదన ఇవ్వాలని ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించారు.సిజిఎఫ్ (సర్వ శ్రేయో నిధి)నిధులతో ఆలయాల పునర్నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

- ఎమ్మెల్యే ఏలూరికి సన్మానం : పర్చూరు నియోజకవర్గంలో పలు ఆలయాలకు భారీగా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఆయా గ్రామాల నాయకులు, మహిళలు వేద పండితులతో కలిసి ఘనంగా సత్కరించారు.పురోహితులు ఆశీర్వచనాలతో గ్రామస్తులు పూలమాల శాలువాతో సన్మానించారు. నియోజకవర్గంలో సుమారు రూ.11 కోట్ల సీజీఎఫ్ నిధులతో ఆలయాల పునర్నిర్మాణానికి కృషి చేశారు.

13న కోటి సంతకాల ప్రజా ఉద్యమ ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణపై వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి అనూహ్య స్పందన వచ్చిందని వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు మేరుగ నాగార్జున,మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిలు తెలిపారు.ఈనెల 13న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ఉద్యమ ర్యాలీ ఉదయం జీబీసీ రోడ్‌లోని టెలిఫోన్ ఎక్స్చేంజి వద్ద ఉన్న వైస్సార్ విగ్రహం వద్ద నుంచి నుండి చీలురోడ్డు వరకు ర్యాలీ జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే ప్రభుత్వ దుర్మార్గపూరితమైన విధానాలకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగిందన్నారు.కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో సాగిందన్నారు.కోటి సంతకాలు

అనుకుంటే అంతకుమించి వచ్చాయని చెప్పారు.ఇప్పటి వరకు నియోజకవర్గ స్థాయిలో సేకరించిన సంతకాలను పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో గవర్నర్‌కి కోటి సంతకాలు ప్రతులను అందజేయును అన్నట్లు చెప్పారు.వైద్య విద్యను అభ్యసించి ప్రజలకు వైద్య సేవలు అందించాలనుకుంటున్న పేద విద్యార్థుల స్వప్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమాధి చేస్తుందన్నారు.ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రవేటీకరించేందుకు చంద్రబాబు సర్కారు తీసుకున్న నిర్ణయంపై వైసీపీ అధినేత ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,వైసీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు,చేజర్ల నారాయణరెడ్డి,జోగి రాజా,కొక్కిలిగడ్డ చెంచయ్య, బొలిమేర అనిల్ కుమార్,ఏడుకొండలు రెడ్డి,చిన్న పోతుల హరిబాబు,కటికల యెషువ,అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుపై కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఓ వ్యక్తి విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించారంటూ దళిత సంఘాలు జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.వివరాల్లోకి వెళితే గత నెల 14వ తేదీ న బలుసులపాలెం గ్రామానికి చెందిన మొగలిపువ్వ శ్రీనివాసరావు తన కారులో తెనాలి వైపుగా వెళుతూ ప్రమాదవశాత్తు బైక్‌ను ఢీకొనడంతో ఇంటూరు గ్రామానికి చెందిన కె.ప్రేమ సుధీర్ తీవ్ర గాయాల పాలయ్యాడు.క్షతగాత్రుని వెంటనే ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించినప్పటికీ సుమారుగా 20 రోజులు ఉండి బుధవారం సాయంత్రం మృతి చెందినట్లుగా ఆ గ్రామస్తులు తెలిపారు.జరిగిన ఘటనపై పోలీసులు శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానిక ఐలాండ్ సెంటర్

కూడలిలో మధ్యాహ్నం ధర్నాకు దిగారు.హఠాత్తుగా జరిగిన పరిణామంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు,వృద్ధులు,చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.స్థానిక పోలీసులు ఎంత సర్ది చెప్పినప్పటికీ వినిపించకపోవడంతో డిఎస్పి శ్రీనివాసరావు,సీఐ సురేష్ బాబు, నగరం,అమృతలూరు,భట్టిప్రోలు ఎస్సైలు, చుండూరు సీఐ ఇతర పోలీస్ స్టేషన్ పరిధి నుండి పోలీస్ సిబ్బంది భారీగా చేరుకొని ఆందోళనకారులను శాంతింప చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు.మూడు గంటలకు పైగా నిర్వహించిన ఈ రాస్తారోకోతో స్థానికుల వద్ద నుండి ప్రయాణికుల వరకు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.అనంతరం పోలీసులు ఆందోళనకారులతో చర్చలు జరిపి ప్రమాదానికి కారకులు అయినవారిని శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

ఘనంగా మెగా పిటియం సమావేశాలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు (మెగా పిటియం 3.0) బడి పిలుపు- వికసిత ఆంధ్ర మలుపు కార్యక్రమాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు శీలంవారిపల్లి, సి.ఎస్.పురం, చింతపూడి నాగులవరం, పెద్దరాజుపాలెం, నల్లమడుగుల, దర్శిగుంటపేట, అంబవరం, అరివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయం, అలాగే ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన ఈ సమావేశాలకు అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.సి.ఎస్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీ సాబేగం అధ్యక్షతన జరిగిన సమావేశమునకు

ఎంఈఓ రాజాల కొండారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి,యన్ సి. మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు మరియు కెజిబివి విద్యాలయంలో జరిగిన సమావేశమునకు షేక్ రేష్మ అధ్యక్షతన జరిగిన సమావేశమునకు ఎంపీడీవో వి.ప్రతాపరెడ్డి, ఎస్సై వెంకటేశ్వర నాయక్, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మారెడ్డి, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య శీలంవారిపల్లి కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ 2 మరియు కోయిలంపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులల అధ్యక్షతన జరిగిన సమావేశమునకు గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ లు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి పాఠశాలల్లో సదుపాయాల మెరుగుదల హాజరు శాతం పెంపు, ప్రభుత్వం చేపట్టిన విద్యా సంక్షేమ కార్యక్రమాలు అమలు గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో సిఎస్పురం హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ షేక్ హుస్సేన్ బి బిజెపి నాయకులు ఇండ్ల సత్యం, రేనాటి వెంకటేశ్వర్లు,పులి రాజశేఖర్,పోకల నరసింహులు, సందలూరి బాలకాశయ్య, కాలువ నరసయ్య,షేక్ ఖలీల్ ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ లు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత స్థాయి విద్య

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించినవారే అత్యున్నత స్థాయిలో ఉన్నారని త్రిపురాంతకం తహసీల్దార్ చీరాల కృష్ణమోహన్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని అన్ని పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాలతో తల్లితండ్రుల,ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ముందుగా ప్రార్ధన గీతంతో సమావేశాన్ని ప్రారంభించారు.చిన్నారులు నృత్యాలతో,పాఠ్య పద్యాలు, సోది చెప్పే సోద్దెమ్మె వేషధారణతో అలరించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే అత్యున్నత పదవులలో ఉద్యోగాల్లో ఉన్నారని గుర్తు చేశారు. తనుకూడా ఒంగోలు మున్సిపల్ పాఠశాలలో విద్యను అభ్యసించినా వాడనే అని వివరించారు.తన చిన్న వయస్సులో ఉపాధ్యాయులు క్రమశిక్షణ లేకుండా ఉంటే కొట్టారని తన బాల్య జీవితాన్ని గుర్తు చేసుకున్నారు.పిల్లల భవిషత్ పై ఉపాధ్యాయులే కాక తల్లితండ్రులు కూడా శ్రద్ధ వహించాలని అన్నారు.ఇంటి వద్ద కనీసం కొంత సమయం అయినా చదివించి మెరుగైన భవిషత్ అందుతుందన్నారు. ఎస్సీ బాలికల వసతి గృహం సంరక్షకులు నాగ లక్ష్మి,బాలుర వసతి గృహం సంరక్షకులు కిరణ్,తల్లి తండ్రుల కమిటీ చైర్మన్ చల్లా హైమావతి,వైస్ చైర్మన్ ఏడుకొండలు, ఉపాధ్యాయులు జాన్ సామ్యుల్లు, ఏడుకొండలు,శ్రీనివాస్ రెడ్డి,విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి ఎన్నికల విద్యార్థి,తల్లిదండ్రులకు సన్మానం :-

మాక్ అసెంబ్లీకి త్రిపురాంతకం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి మెడబలిమి నవదీప్ ఎంపిక అయ్యి అందులో పాల్గొనడం జరిగింది.అందుకు గాను నవదీప్,అతని తల్లితండ్రులకు పాఠశాల సిబ్బంది, తహసీల్దార్ కృష్ణమోహన్, పాల్గొన్న అధికారులు శాలువా పూలమాలలు వేసి సత్కరించారు.

13న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - పర్చూరు : జాతీయ లోక్ అదాలత్ ఈనెల 13వ తేదీ శనివారం జరుగుతుందని మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి శుక్రవారం ప్రకటనలో తెలిపారు.కోర్టు పరిధిలోని కేసులలో పరిష్కరించదగిన వాటిని కక్షిదారులు రాజీమార్గంలో పరిష్కరించుకొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు.

ప్రజా దర్బార్‌లో అర్జీల వెల్లువ

విశాలాంధ్ర - చీరాల టౌన్ : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా దర్బార్‌కి వినతులు వెల్లువెత్తాయి.ఉదయం నుంచే ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య దృష్టికి తీసుకువచ్చారు.మొత్తం 165 పైగా అర్జీలు అందగా వాటిలో ఇంటి నిర్మాణాలు,ఇంటి స్థలాలకు 110,పింఛన్లకు 40,వివిధ సమస్యలకు 15 అర్జీలు వచ్చినట్లు ఎమ్మెల్యే చెప్పారు.ప్రతి అర్జీపై తక్షణ చర్యలకు అధికారులకు సూచనలు జారీ చేశారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రజా దర్బార్ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతువరపు జనార్ధన్,మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత,కూటమిలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

పేరెంట్స్ ,ఉపాధ్యాయుల సమావేశంలో కలెక్టర్

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని కొప్పెరపాడు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొని విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని అలాగే గవర్నమెంట్ స్కూల్లో ఇటీవల జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకులు పొంది ఉన్నారని కొప్పెరపాడు స్కూల్ విద్యార్థులను అభినందించారు.అనతరం కలెక్టర్ మండల అధికారులతో,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్కూల్లో సమస్యలు ఉపాధ్యాయులు,విద్యాబోధన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో పలు సూచనలు వివరించారు. ఎమ్మార్వో రవి నాయక్,ఎండిఓ కృష్ణకుమారి,ఎంఈఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గోల్డెన్ స్టార్ అవార్డులు

విశాలాంధ్ర - తర్లుపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులలో,టాప్ 10 విద్యార్థులకు మొత్తం 50 మందికి ఎస్ఏ వన్ ఫలితాల ఆధారంగా,బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ గోల్డెన్ స్టార్ అవార్డుతోపాటు,వాటర్ బాటిల్‌ను బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ తెలిపారు. పాఠశాల వైస్ ఎస్ఎంసి చైర్మన్ కొండెబోయిన దుర్గా భవాని విజేతలకు గోల్డెన్ స్టార్ అవార్డులను అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బిగ్ హెల్ప్ చైర్మన్ గోసు శ్రీనివాసులు,ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధాకర్,అవార్డు డైరెక్టర్ కె ప్రదీప్ కుమార్, అధికారులు,నాయకులు,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర-దర్శి : దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ప్రభుత్వ మెగా పేటీఎం 3.0 విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, విద్యార్థినీలు వాళ్ళ తల్లిదండ్రులు పాల్గొన్నారు. కళాశాల సిబ్బంది ప్రిన్సిపల్ ఎన్, యోనతన్,అధ్యాపకులు ఆర్, కోటయ్య టీ, విజయలక్ష్మి ఎం.రంగయ్య శెట్టి, యు సుబ్బయ్య, ఎన్ సి హెచ్ చెన్నయ్య, జె చెన్నకేశవ రావు, కే, రమేష్, లక్ష్మి నాయక్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

విశాలాంధ్ర - నిజాంపట్నం : విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు. ఎస్సీ, బీసీ గురుకులాల్లో శుక్రవారం మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారులు కుమారి శివలీల,మాధవీలత మోపిదేవి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు ఖాదర్ బాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.